స్కెచ్

# ముగ్గురు మూర్తులు

"మంజుశ్రీ"

పరమేశం విసుక్కున్నాడు ఛా,ఛా, పాడు బ్రతుకు ఎప్పటికీ మంచి రోజులొచ్చేది ఇలా నిస్పృహగా బ్రతకడంకంటే చావడంమేలు కాని చావటం చాలా కష్టం క్షణికమైన వుద్వేగంలో చావుగురించి తలచుకున్నా ఎంత దుర్లభమో చావడమంటే, తర్కించుకున్నాడు పరమేశం

లేవటం, భోజనం, కాలేజీ, సాయంత్రం, నిస్పృహ అలుముకోవడం మామూలైపోయింది రెండణాలు కూడా వుండవు కాఫీ తాగుదా మనుకుంటే నాన్న నడుగుదా మనుకుంటేనే భయం ముడతలుపడ్డ కనుబొమ్మల క్రింద అనంతమైన ఆవేదన గూడు కట్టుకొని కాపురం చేస్తుంటుంది ఏమిటో నిర్లిప్తత కళ్ళలో కదులుతుంటుంది తాను అడగలేదు పరమేశం వంటింట్లోకి పోయి అమ్మ నడుగుతాడు కాసేపు అడిగించుకొని వుంటే ఇచ్చేస్తుంది, లేకపోతే తెచ్చిస్తుంది అవసరం అంటాడు, అవసరమే మరి కాస్త హాయిగా గాలి పీల్చుకోవచ్చు ఆ కాసిని కాఫీనీళ్లు గొంతులో పోసుకొని పార్కులో శ్రావ్యమైన సంగీతం వింటూ కూచుంటే భవిష్యజ్జీవితంలోని మధుర ఘట్టాలన్నీ కమ్మగా, కలలుగా, అలలుగా సుళ్ళు తిరుగుతాయి కళ్ళల్లో భవిష్యత్తుమీద ఆశ పెట్టుకోకపోతే వర్తమానం వ్యథా భరితంగా వుంటుంది అందుకని భవిష్యత్తును గురించి కలలు కనాలి

పరమేశం ఇంట్లోకొచ్చి అమ్మ నడిగాడు ఒక దండకం చదివింది బొగ్గుల్లేవుట కట్టెలు ప్రొద్దుట అయిపోయాయట అమ్మ విసుక్కుంటున్నది "ఈ సంసారం నేనేం చేయలేను బాబో" అంటుంది పరమేశం బుద్ధెరిగిన నాటినుండీ అలానే అంటున్నది కాని అమ్మ కళ్ళలో అసంతృప్తి లేదు అమ్మకు భవిష్యత్తుమీద ఆశవుంది అందుకే అంత ఓర్పు

ఎట్లానో ఇచ్చింది తువాలుబెట్టి మొహం తుడుచుకుని బయలుదేరాడు బయట పంచలో జామచెట్టుకు పాదు వేస్తూ నాన్న కనబడ్డాడు ఎంతమార్పు! పరమేశం ఇవాళదాకా కనిపెట్టలేకపోయాడు అమ్మ అందుకేగాబోలు "జీతంరాగానే మందు తెచ్చుకోండి" అని చెబుతున్నది పూర్తిగా పాలిపోయాడు నడుం వంగుతున్నది పరమేశం హృదయం గుబులు గుబులుమంది

ఇలా ఎన్నాళ్లు గడవాలి "ఎవ్వాళ్టికి అంతం అమ్మయ్య కష్టాలన్నీ గట్టెక్కినయ్ ఇవాళనుంచి హాయిగా బ్రతకొచ్చు విశ్రాంతి సంపూర్ణంగా లభిస్తుంది" అని ఏనాటికైనా అనుకోటానికి వీలు కలుగుతుందా? ఇట్లాతనే నరకం అనుభవిస్తున్నాడా? లేక అందరూ ఇంతేనా? ప్రతి ఇంట్లోనూ, ప్రతి సంసారంలోను ఏవో కొన్ని బాధలుంటూవుంటాయి తప్పదు హెచ్చుతగ్గులుమాత్ర ముంటాయి

ఆలోచించటం ఒక పెద్ద జబ్బు మనసు చెడుతుంది. నిరాశావాదం పుట్టుకొస్తుంది నిస్పృహ యేర్పడుతుంది కాని ఆలోచించటం లేకపోతే మనిషి బ్రతకలేడు ఆలోచనలు మనిషిని వర్తమానం నుంచి తీసుకెళ్ళుతయ్ భవిష్యత్తులో ఎంతో సుఖాన్నీ, సౌందర్యాన్నీ తలచుకొని మానవుడు తృప్తిజెందుతాడు ఆలోచనే మానవాళికి భగవంతుడనుగ్రహించకపోయినట్లయితే, తనలాంటిమనుష్యులెప్పుడో ఆత్మహత్య చేసుకునేవాళ్లు

పరమేశం అడుగుముందుకెయ్యలేకపోయాడు ఏమిటో తెలీని బాధ నరనరాన్నీ దహింపచేస్తున్నది ఏమిటో అశాంతి గూళ్ళుకట్టుకొని, కో అని అరుస్తున్నది తనలో

ఎవరికోసమీ తాపత్రయం ఎవరికోసం యీ అశాంతి ఎవరికోసం యీ ఆలోచన ఎవరికోసం యీ జ్వాల తనని దహించివేస్తున్నది?

బుచ్చిబాబు చెప్పినట్లు "మెదడు అనేది లేకుండావుంటే బాగుండును లేకపోతే మెదడు నెత్తిమీద వొక డొప్పలాగా వుండివుంటే దాన్ని బైటికిలాగి వుఫ్‌మని వూది దుమ్ముగట్రా తుడిచి బాగుచేసి మళ్లా తగిలించవచ్చుకదా వర్తమానం తప్ప భావికాలం, భవిష్యత్తు వుండకూడదు మనిషికి ఆ రెండూ వర్తమానాన్ని నిరంతరం హత్య చేస్తుంటాయి భావికాలంలో తీర్పుచెపుతుంది భవిష్యత్తు శిక్షిస్తుంది ఆ రెంటిలిగురించి, చింతించి, కృశించి, శల్యమై మనిషి వర్తమానంలో ఆత్మ హత్య చేసుకుంటాడు"

ఎంత బాగా చెప్పాడు ఎంత గొప్ప సత్యం యిది! తాను ఆలోచించలేదు ఆలోచించకుండా వుండలేదు ఆలోచనలు మనస్సును మెలిపెడ్తయ్, అయినా ఆలోంచక తప్పదు పరమేశం ఇలా తర్కంలోపడి కొట్టుకుంటున్నాడు అడుగు ముందుకుపడలేదు అలానే తండ్రివైపు చూస్తూ నిలబడ్డాడు పండిపోయిన ఆకులను రాల్చాడు పాదులో నీళ్లపోశాడు వెనక్కుతిరిగి స్వేదజలం తుడుచుకుంటుంటే ఆయనకు పరమేశం కన్పించాడు పరమేశం అడుగు ముందుకువేశాడు వాకిలి దాటుతుండగా ముసలాయన కంఠం ధ్వనించింది. 'నాయనా పరం'అని పరమేశం వెనక్కుతిరిగాడు మెల్లిగా నడిచాడు ముసలాయన తువ్వాలు బుజాన వేసుకుని పంచలోకి నడిచాడు పరమేశం అనుసరించాడు గోడకు జార్లగిలబడి "ఇదంతా ఎవరికోసం నాయనా?" అని ప్రశ్నించాడు "నాకోసం నాన్నా" పరమేశం సమాధానం చెప్పాడు ముసలాయన కళ్ళు వింతగా మెరిసినై

మరి మమ్మల్ని సుఖపెట్టావ్? ముసలాయన వింతగా ప్రశ్నించాడు

"ఎందుకు సుఖపెట్టను నాన్నా?" ముసలాయన కళ్ళు ఆశతో మెరిసాయి గొంతు సవరించుకొని చెప్పటం మొదలెట్టాడు "మానవుడు ముగ్గురి బాధ్యతలను తనపైన వేసుకొని, వాళ్ళ జీవితాలను, సుఖవంతం చెయ్యాలి నాయనా, ఎవరి జీవితంలోనైనా ఆ ముగ్గురు మూర్తులే ముఖ్యులు వాళ్ళెవరో చెప్పుకో"

"అమ్మ, నాన్న,

ఇంకా ..

.

భార్య నాయనా

పరమేశం ముఖం ఎఱ్ఱపడ్డది "అవునునాన్నా" అన్నాడు

"నాకు ఎప్పటికీ తీరని దిగులొకటుంది నాయనా, ఏమిటో తెలుసా?"

"ఏమిటి నాన్నా"

"ఆ ముగ్గురి మూర్తులకూ నా జీవితంలో సుఖశాంతులు కల్పించక లేకపోయినాను అదేనా బాధ అదే నాయనా జీవితాంతంవరకు రగులుతున్న జ్వాల"

"మానవుడు అశక్తుడైతే ఏంచేస్తాడునాన్నా?"

"అశక్తత మానవునిలో లేదు నాయనా మానవుడెప్పుడూ అశక్తుడుగాడు అశక్తత ఊహామాత్ర జనితమే నాయనా మా నాన్న విశ్రాంతి సమయాల్లో ఫ్యాక్టరీ కూలిపని చేసేవాడు మా అమ్మ ఎంత కష్టపడేదో మీ అమ్మ నావల్ల సుఖపడ్డదేముంది నాయనా? ఆ ముగ్గురు మూర్తులకు సుఖశాంతులు కల్పించలేక పోయాను నేనుకానీ సంపాదించకముందే అమ్మ చచ్చిపోయింది నాన్న నేమాత్రం సుఖపెట్టలేక పోయాను"

"ఎప్పుడోకప్పుడు సుఖపడి తీరుతారు నాన్నా"

"నేను మాత్రం సుఖపెట్టలేక పోయినాను నాయనా" ముసలాయన కళ్ళలో నీళ్ళు తిరిగినై కళ్ళు తుడుచుకుని పరమేశం ముఖంకేసి చూశాడు పరమేశం సజలనయనాల్లో ముసలాయన అమరత్వం పొందిన వాళ్ళనాన్నను చూసి కదిలిపోయాడు

---

సౌదీ అరేబియా రాజు బొంబాయిలో ఉండే నాలుగురోజుల్లోనూ, ఆయన కోసం ప్రత్యేక ప్రదర్శనాలు ఏర్పాటుచేయబడినవి—నాటకాలు, గానసభలు, నృత్యాలు మొదలైనవి కాని వాటిలో స్త్రీలు పాల్గొనకూడదు పురుషులూ, జంతువులూ తప్ప యింకెవరు పాల్గొన్న ప్రదర్శనలనైనా చూడకూడదని ఆ రాజుగారి నియమం.